ChimataMusic.com
Patha Patala Parnasala

# ఏ శుభ సమయంలో.. ఈ కవి హృదయంలో

చిత్రం: మనసు-మాంగల్యం (1970)

పాడినవారు: సుశీల, ఘంటసాల

సంగీతం: పెండ్యాల నాగేశ్వరరావు

గీత రచయిత: దాశరధి

---

పల్లవి:

ఏ శుభ సమయంలో.. ఈ కవి హృదయంలో

ఏ కాలి అందెలు మ్రోగినవో.. ఎన్నెన్ని ఆశలు పొంగినవో

ఏ శుభ సమయంలో.. ఈ చెలి హృదయంలో

నీ ప్రేమగీతం పలికిందో.. ఎన్నెన్ని మమతలు చిలికిందో

ChimataMusic.com
Patha Patala Parnasala

హ హ్హా..

హ హ్హా..

హ హ్హా..

హ హ్హా..

హాహాహా హాహాహా హా హా హా హా

చరణం 1:

కలలో నీవే ఊర్వశివే.. ఇలలో నీవే ప్రేయసివే

కలలో నీవే ఊర్వశివే.. ఇలలో నీవే ప్రేయసివే

ఆ ఆ అఆ.. నీడే లేని నాకోసం.. తోడై ఉన్న దేవుడవే

నీడే లేని నాకోసం.. తోడై ఉన్న దేవుడవే

చిక్కని చీకటిలోన.. అతి చక్కటి జాబిలి నీవే

ఏ శుభ సమయంలో.. ఈ కవి హృదయంలో..ఓ ఓ..ఓఓ

చరణం 2:

మనిషై నన్ను దాచావు.. కవివై మనసు దోచావు

మనిషై నన్ను దాచావు.. కవివై మనసు దోచావు

నిన్నే గెలుచుకున్నాను.. నన్నే తెలుసుకున్నాను

నిన్నే గెలుచుకున్నాను.. నన్నే తెలుసుకున్నాను

పందిరి నోచని లతకు.. నవనందనమైతివి నీవే

ఏ శుభ సమయంలో.. ఓ..ఓ..ఓ

ChimataMusic.com

చరణం 3:

నీలో విరిసె హరివిల్లు.. నాలో కురిసె విరిజల్లు

Patha Patala Parnasala

నీలో విరిసె హరివిల్లు.. నాలో కురిసె విరిజల్లు

ఆ ఆ అఆ.. కనులే కాంచి స్వప్నాలు.. నిజమై తోచె స్వర్గాలు

కనులే కాంచి స్వప్నాలు.. నిజమై తోచె స్వర్గాలు

నవ్వుల ఊయలలోని.. నా యవ్వన శోభవు నీవే

ఏ శుభ సమయంలో..

ఈ చెలి హృదయంలో

నీ ప్రేమగీతం పలికిందో..

ఎన్నెన్ని మమతలు చిలికిందో

హ హ్హో..

హ హ్హో..

హ హ్హో..

హ హ్హో..

హాహాహ హాహాహ హొ హొ హొ హొ

ChimataMusic.com
Patha Patala Parnasala